# ఆలాపన

★

* రచన : శ్రీ విజయభాస్కర్ *



నా పేరు విద్యాసాగర్. నేను చిననాటినుండి అతి గారాబంగా పెరిగాను. చిననాడు ముద్దుమోముచూసి ప్రతి ఒక్కరు ప్రీతితో ముద్దాడేవారు. వీడికి రాజ యోగం ఉందని పండితులు చెప్పారు. అదృష్ట జాతకుడని జ్యోతిష్యులు చెప్పారు. నేను పుట్టిన వేళా విశేషమేమో! మా ఇంట్లో లక్ష్మి తాండవించింది. హస్త రేఖ అదృష్ట అని తెలిసినవాళ్ళు చెప్పారు. బొబ్బ పండులా ఉన్న నన్ను అమ్మలక్కలంతా ఎత్తుకుని ఆడించేవారు.

కాల గమనములో జాతకమే తలక్రిందులయింది. నాపై అందరికి ద్వేషం ఏర్పడసాగింది. ప్రేమించేవాళ్ళు అసహ్యించుకో సాగారు. ముద్దాడేవాళ్ళు మూతి దింపేవారు. కొందరి జీవితాలకు నా పుట్టుక అదృష్టం కాగా, నా జీవితం దురదృష్టంవైపు దారితీసింది, రానురాను ఆశా జ్యోతులు ఆరి పోసాగాయి. ఊహాలు ఊహాలుగానే మిగిలిపోయాయి. నేను కన్న బంగారు కలలు కల్లి బంగారమయింది. చూపుల కిరణాలు ఒకప్పుడు ఆకర్షవంతమయినా, ఇప్పుడుమాత్రం కంపు కొడుతున్నాయి.

ఒకప్పుడు హృదయానందభరితులయి చూసేవాళ్ళు ఇప్పుడు వింతగా చూస్తున్నారు. ప్రాణ స్నేహితులే ఆగర్భ శత్రువులయినారు. భాగ్యరేఖ నేడు దుర్భర అవస్థలో కొట్టుకుంటున్నది.

చిరు హాస్య వదనం నేడు...ఎండి...వాడి రాలి పోతున్నట్లుగా ఉంది. కోరిక పడ్డవాళ్ళు కోరి దూరం పొమ్మంటున్నారు. నా అన్నవాళ్ళే నాకు గంజికూడా పోయమంటున్నారు. విశం త్రాగమనడం లేదు. విశం లాంటి బాధల పడమంటున్నారు. నేనంటే గిట్టని వాళ్ళకు నాపై జాలి వేసింది. జీవితాన్ని ధైర్యంతో ముందుకు సాగనివ్వమంటున్నారు.

చివరకు ఒక నిశ్చయానికొచ్చాను. చీకటి ఎంత కాలం...? వెలుగు ఎంత కాలం...? అలాగే జీవితంలో కష్టసుఖాలు ఉన్నాయని అర్థం చేసుకున్నాను. కాని, నానుండి చీకటి దూరం కావడం లేదు. చీకటిని వీడి ముందుకు పోతున్న కొలది కారు చీకట్లే ఎదురైంది. అయినా ముందుకు నడుస్తూనే ఉన్నాను. మధ్యలో ఎన్నో ఆటంకాలు వస్తూనే ఉన్నాయి. వాటిని ఎదురర్కొంటున్నాను. కాని, ఎంత కాలమని ఈ జీవితాన్ని ముందుకుపోనివ్వను, నాలో ఓపిక నశించిపోతున్నది. చరమ ఘట్టంలో అడుపెట్టాను. కాని చీకటి నన్ను విడవడం లేదు, వెలుగు దరి చేరడం లేదు. కాని నా మస్సు చెబుతూనే ఉంది. తల వంచకు, చీకటికి భయపడకు, ఎదుర్కొంటూ ముందుకు సాగిపో! వెలుగు కనిపించక పోదు. రాబోయే వెలుగుకోసం చీకటిని చీల్చుకుంటూ పోతున్నాను.

చివరకు మరో నిర్ధారణకు వచ్చాను. ఎంత చీకటిని చీల్చుకుంటూపోయిననూ చీకటి ఎంత కాలముండాలో అంత కాలముంటుంది. అలాగని ఊరుకుంటే...

---

నాతో చెప్పకూడదా అంటావేమో? కాని లాభం లేదు అశోక్. అన్నింటికీ కాలమే జవాబివ్వాలి. నీలో లీల పట్ల ఏమైనా గౌరవాన్ని పెంచుకుంటే అలాగే పదిల పర్చుకో, ఒక స్నేహితుడువి, పాఠకుల మనస్సెరిగిన రచయితవి నీవు నేనెలా చెప్పాలి నీ ప్రశ్నలకు కాలమే బదులు పల్కాలి అంతే...

చీకటిలో ముసుగు మనుషులు భాదిస్తున్నారు. ముందుకు పోదామంటే ఓపిక నశిస్తున్నది. కాని ఆశ పొమ్మంటుంది. ముసుగు మనుషుల్లాగే నేనూ ముసుగు మనిషినయితే...? కాకూడదు. ముసుగు మనుషులను ఎదుర్కొంటూ పోవాలి. అప్పుడు వెలుతురు కిరణాలు ప్రసరింపకపోవు.

కాని ఎంత కాలమని జీవితంతో పోరాడను? క్రమక్రమేణ నాలో ఆశలు సన్నగిల్లింది. బ్రతుకు బారమయిపోతుంది. గుండె బరువైపోయింది. విడి మోసానికి బానిస నయిపోతున్నాను.

కాని ఇప్పటివరకు ఎవరికి తల వంచలేదు, వంచను కూడా. వంచక తప్పేట్టు లేదు. ఏమి చెయ్యాలో పాలుపోవడం లేదు, ఆశ ముందుకు రమ్మంటుంది. శరీరం వెనక్కు లాగుతుంది. దేవుడిపై భారం వదిలాను, అన్నీ రాళ్ళపైన పడుతున్నాయి, వాటికి తట్టుకునే ఓపిక లేదు, ఎదిరించే శక్తి లేదు.

అయితే ఏదో ఒకటి జరగాలి, ఓటమి, గెలుపు, ఈ రెంటి మధ్య నలిగిపోతున్నాను, దేనికి దరి చేరలేకపోతున్నాను, ఎందుకు చేరలేకపోయాను, దీనికి కారణం ఎవరు? ఏమో తెలియదు. ఎందుకిలా పిచ్చివాణ్ణి ఔతున్నాను, ఎందుకింత బలహీనత ప్రవేశించింది, ఆశలు ఆశయాలు ఏమయినట్లు, ఎంతవరకీ బ్రతుకీడ్చను, దీనికి పర్యవసాన మేమిటి? జీవితానికి పరిష్కార మెప్పుడు? నాలో ఆశ చిగురించే దెప్పుడు? మొగ్గతొడిగేదెప్పుడు? వీటికి విరుద్ధంగా అంత మొందే దెప్పుడు? ఏవీ తోచడంలేదు, నడి సముద్రంలో నావలాగ ఉంది బ్రతుకు, ముందు అలలు, వెనక అలలు, ఎటూ చేరుకోలేకపోతున్నాను, ఈ వాతావరణం చల్లబడే దెప్పుడు? ఈ అలలు ఒక వైపే కాకుండా రెండు వైపులా ఎందుకు వస్తున్నట్టు? నన్ను పరీక్షించడానికా...! అయితే నేనంత పుణ్య పురుషుణ్ణా...! నావల్ల కొందరికి లాభం...కొందరికి నష్టం ఉందా! లేక ఇద్దరు మాంత్రికులు పోటీపడి నన్నిలా నడిపిస్తున్నారా! ఐతే ఆ ఇద్దరు మాంత్రికుల

**YET...**

**ANOTHER HUGE**

**EXPORT ORDER!!**

**FOR LEELA**

**LEELA, A SYNONYM**

**FOR QUALITY HOSIERY**

**Mfrs. :**

**LEELA HOSIERY MILLS**

**RAYAPPAPURAM EXTN. : : TIRUPUR-638601**

**Tel. : "ANDERGAD" Phone : 21675**

బలాలు సమానమేను! ఐతే, నాలోని జ్యోతి ఆరిపోవడం లేదు. ప్రకాశవంతంగా వెలగనూలేదు. అలలు చల్లబడ్డా గమ్యం చేరడానికి కొంతకాలం పడుతుంది కదా! అప్పటికే జీవితం సగం గడచిపోవునే...! కోరిన కోర్కెలు నెరవేరే దెప్పుడు? చివరిఘడియల్లో సుఖాన్ని ఘ్రోలుతానేమో! అది ఎలాంటి సుఖం...? గతాన్ని మరిపించే అంతటి మధురమైన సుఖమా...! కాదా, నమ్మశక్యం కావడం లేదు, అంత సుఖాన్ని ఘ్రోలలేను, ఇక జీవితంతో పోరాడలేను, గమ్యాన్ని చేరుకోలేను, మంచి, చెడు; ఆడ, మగ; పాపం, పుణ్యం; ఆశ, నిరాశ; రెండు విరుద్ధ తత్వాలమధ్య నలిగిపోవలసిందేనా! జీవితం ఇలాగే అంత మొందుతుందా? జాలిపడేవారు జాలి చూపుతారు, దూషించేవారు దూషిస్తారు, జాలితో ఆశ, దూషణతో విరక్తి కలుగుతుంది.

ధైర్యాన్ని, బలాన్ని మాత్రం ఎవరూ చేకూర్చడం లేదు, ఎందుకింత విధివైపరీత్యం, చేయరాని తప్పు నేనేమి చేశానని? నాకు తెలిసినంతవరకు ఏ తప్పూ చేయలేదే! అనుభవించడం తప్ప, ముందు చేయబోయే పాపాలకు ఇది శిక్షకాబోలు! ఏమిటో...ఆయాసం అధికమవుతుంది, శ్వాస భరువుగా వస్తుంది, మళ్ళి తగ్గుతుంది, ఇది రెండు వజ్రాలమధ్య పోరాటంలాగుంది, మంచి, చెడు మధ్య కలహంలాగుంది, చెడును ఎదిరించలేకపోయాను, మంచికి తల వంచలేకబోయాను, మంచి, చెడు ఆటలాడుకొంటున్నాయి. నా మనసు పరిపరి విదాల ఆలోచనలకు లోనవుతుంది, ఏ ఆలోచనా నిలవడం లేదు, ఏ పనిలోనూ నిమగ్నత కావడం లేదు, ఏమి చేయాలో పాలుబోవడం లేదు, నాపై నాకే అసహ్యం వేస్తుంది, బాధ కల్గుతుంది, వింతగా తోస్తుంది, అప్పుడప్పుడు మొండి ధైర్యాని కొస్తాను, జరగబోయే పర్యవసానానికి కలత చెందుతాను, మనస్సు వెనక్కు ముందుకు లాగబడుతోంది, ఒక చోట నిలవడం లేదు, దీన్ని ఆధారం చేసుకోలేక బోతున్నాను. హృదయంలో చూసిన ప్రతి వస్తువు వికారాన్నే సృష్టిస్తుంది, నిజాలన్ని చేదుగానే అనిపిస్తాయి, ఎవరిబోదనా తలకెక్కడం లేదు,

There is Joy
Where there is
HIGH PRESSURE WATER SYSTEM


JOTHI
ENGINEERING WORKS
INDUSTRIAL ESTATE
MADURAI-625007
--ATHMAS

అప్పుడప్పుడు ఊపిరి సలపకుండా ఆలోచనలు హృదయంలో మెదలుతాయి. తెలియకుండానే నా వింత తత్వంవలన కొందరికి మంచి, కొందరికి చెడు కాగలుగుతున్నాను, అప్పుప్పుడు నన్ను నేనే ప్రేమించుకుంటాను అసహ్యించుకుంటాను కూడా, నాపై నాకే జాలి వేస్తుంది. కోపం వస్తుంది కూడా! ఎవరినో ఏమో చేయాలనిపిస్తుంది, ఎవరైన నన్నేమైన చేస్తారనే భయం కలుగుతుంది.

నాలో వికారత ఏర్పడుతుంది, ఆశాభావం సన్నగిల్లుతుంది. ఈ దుర్భర అవస్తలో దేనికీ తల వంచక తప్పడం లేదు, అప్పుడప్పుడు ఎదురాడకా తప్పడం లేదు, కోపం వస్తుంది...భయం వేస్తుంది, నవ్వాలనిపిస్తుంది...ఏడ్పు వస్తుంది, ప్రేమించాలనిపిస్తుంది... ద్వేశం ఏర్పడుతుంది, తల తిరిగితే బాగుండనిపిస్తుంది, మందు కావాలనిపిస్తుంది.

అంతు తెలియని ఈ వింత మనస్తత్వానికి అంత మెప్పుడో!

నా తోటివారి ఊహలు నెరవేరాయి, అనుభవిస్తున్నారు, కటిక దరిద్రుడైనా నవ్వుతూ బ్రతగ్గలుగుతున్నాడు.

నాకుమాత్రం నవ్వు, ఏడ్పు; భాద, సుఖం; అన్నీ మిళితమైనట్టుగా అనిపిస్తుంది.

ఎదులో బాధ, శరీరంలో అశక్తత, కళ్ళలో నైరాశ్యం, చూపుల్లో విరక్తి, ఆశ, మోహం అన్నీ అడుగంటుకుబోయాయి. నడవ బలం లేదు, ఆలోచించే శక్తి లేదు, చూడ కళ్ళు తిరుగుతూంది, ఆలోచించి హృదయం బరువైంది. ముందుకు సాగిబోను ఏదో అశక్తత, బాధ, చీకటి, భయంకరమైన నరక లోకపు

G.E.M

జి. ఇ. ఎం.

స్టార్టర్లు మరియు స్విచ్చులనే

అమర్చండి.

టి. పి. ఐ. సి. స్విచ్చులు :—

15 నుంచి 200 ఆంప్స్ వరకు.

ఇనుము క్లాడ్ స్విచ్చులు :—

15 నుంచి 200 ఆంప్స్ వరకు–ట్రిపిల్ పోల్.

15 నుంచి 30 ఆంప్స్ వరకు–డబుల్ పోల్.

15 నుంచి 30 ఆంప్స్ వరకు–ఛేంజ్ ఓవర్.

★

డి. పి. సి. పుష్ బటన్ స్టార్టర్ :—1 నుంచి 8 ఆంప్స్ వరకు. డిస్ట్రిబ్యూషన్ బోర్డులు మొదలైనవి.



: వివరములకు వ్రాయండి :

**Ganapathy Engineering Manufacturers (P) Limited**

GANAPATHY, Post Box No. 6 COIMBATORE-641006.

Phone : 23024 : : Tel. : "POLESTAR"

# మనసులు మారాలి!



* రచన : శ్రీ నూతి శ్యామసుందర్ *

ప్రభాత వేళ, బాలభానుడు తన లేత కిరణములచే ప్రజల్ని మేల్కొలుపుతున్నాడు. పక్షుల కిలకిలారవములు, గుడిలోని జేగంటలు గణగణ మ్రోగుతూ, భాస్కరునికి స్వాగతం పలుకుతున్నాయి.

పూజారి రామయ్య దేవుడికి నైవేద్యం సమర్పిస్తున్నాడు. నుదుట విభూది రేఖలు, పట్టుధోవతి మెడలో రుద్రాక్ష మాలతో గంభీరముగా చూపరులను ఇట్టే ఆకర్షిస్తాడు. దేవుడికి ఆరగింపు అయి బయటికి రాబోయేసరికి అక్కడ ఒక స్త్రీ నిలబడివుంది. పూజారి ఆమెను ఎవరమ్మా నీవు, లోపలికి రా తల్లి అని ప్రేమమీద పిలువగా ఆమె సంతోషంతో స్వామి, నేను, నేను రావచ్చా స్వామి. వద్దనే రాకూడదు, అంటరానిదాన్ని, తనివి తీరా ఆ దేవుని చూడ నోచుకోని అభ్యాని స్వామి. అలా ఎందు కనుకుంటావమ్మా, ఆ పరమాత్ముని దృష్టిలో అందరూ సమానులే, మన మందరం అతని బిడ్డలమే తల్లి. ఈ కుల, మత భేదాలు వాని దృష్టిలో లేవు. ఇవి అన్ని ఈ మానవుడు ఏర్పరచుకున్న బంధనాలు తల్లి.

నిన్ను ఈ దైవ సన్నిధికి రాకుండా ఆపగలం కాని నీ మనసును ఆపగలమా తల్లి. రా తల్లి. వచ్చి నీ దేవుని మనసారా పూజించు తల్లి.

క్రమక్రమంగా ఆలయమంతా జనంతో నిండిబోయింది. అందరూ వెళ్ళిపోయేసరికి ఆలయమంతా బాసిగా మిగిలింది. అందులో వున్నవారు పూజారి, ఆ అమ్మాయి తప్ప ఇంకెవరూ లేరు. అమ్మా ఎక్కడమ్మా నీ ఇల్లు? అని పూజారి అడుగగ, నాకు ఎవరూ లేరండి. అందరు చిన్నప్పుడే పోయారు. ఇంతవరకూ ఎలాగో బ్రతికాను. ఇకముందు ఎలా బ్రతకాలో అంటూ ఏడ్చింది. నిజమే తల్లి వయసొచ్చిన పిల్ల ఒంటిరిగా బ్రతకడం చాలా కష్టం. నీకేమి అభ్యంతరం లేకపోతే నాతోపాటు ఈ ఆలయంలో ఆ రాముని నీడలో వుందాం తల్లి. ఇన్నాళ్ళు ఒంటరిగా వున్న నాకు ఒక తోడు దొరికింది అంటు తృప్తి పడ్డాను అని పూజారి అంటె అలాగె అంటు వప్పుకుంది.

*　　*　　*

అప్పుడే ఈ విషయం వూళ్ళోకి ప్రాలింది,

---

దృశ్యాలు, శరీరం తేలిబోతున్నట్లవుతుంది, ఆశా జ్యోతి ఆరిబోతున్నవుతుంది. ఎవరో నన్ను పిలుస్తున్నట్లుంది, మళ్ళీ ఎవరో లాగుతున్నట్లవుతుంది, మాట తప్పాలనిపిస్తుంది, మాట నిలుపుకోవాలనిపిస్తుంది, నేనేమి చేయుచున్నది తెలియడం లేదు, నేనెవర్నో నాకు తెలియడం లేదు, ఎందుకో ఏమో తెలియడం లేదు.

కళ్ళలో చీకటి, సుడి గుండాలు తిరుగుతుంది. నేను సుఖంగా అందులో కొట్టుకుబోతున్నాను.

ఇప్పుడు జీవితం అమితానందభరితమై తెలియని తీయటి అనుబూతిని పొందుతున్నది.